క్లుప్తంగా

నాణ్యమైన భోజనం అందించాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్ భానుమతి, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్‌రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్‌రావు, ఐఎస్ఆర్‌డీ సంస్థ కన్వీనర్ రాజేందర్‌రావు, ఏజెన్సీ నిర్వాహకులు గంగామణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీకేఎస్ సభ్యత్వ నమోదు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల బాధ్యులు కొప్పుల నర్సారెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని కల్వరాల్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సిద్ధిపేట 320డీ ఆధ్వర్యంలో బుధవారం ప్లేట్లు పంపిణీ చేశారు. ఎంఈవో యోసెఫ్, క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా గవర్నర్ గంప రమేశ్, అమర్నాథ్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీవో సురేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంతోష్‌శర్మ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మోడల్‌స్కూల్ ఎంట్రెన్స్ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సాయిబాబా అన్నారు. మండలంలోని కళ్యాణి, లింగారెడ్డిపేట్, దేవన్‌పల్లి, బ్రాహ్మణ్‌పల్లి, సబ్దల్‌పూర్, మల్కాపూర్, అల్మాజీపూర్ గ్రామాల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ప్రవేశ పరీక్ష దరఖాస్తుపై బుధవారం అవగాహన కల్పించారు. ఈనెల 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వీధులను శుభ్రం చేయాలి




ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

ఎల్లారెడ్డి: వేతనాలను పెంచాలని కోరుతూ కమిషనర్ జగ్జీవన్‌కు మున్సిపల్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. వాటర్‌మెన్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లకు చెల్లిస్తున్న వేతనాలను రూ.16 వేలకు పెంచాలని కోరారు. కార్మికులు చంద్రయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంపు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ అరుణ్ చిన్నారులకు చికిత్స చేశారు. ప్రతిరోజూ ఇంటి వద్ద చేయించే వ్యాయామాలపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సిబ్బంది వెంకటేశం, శివకుమార్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠినచర్యలు

భిక్కనూరు: ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శివప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని మల్లుపల్లిలో దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



దోమకొండలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్



బాన్సువాడ మండలం బోర్లంలో..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- పల్లెల్లో ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్
- పనులను పర్యవేక్షించిన ప్రత్యేకాధికారులు

దోమకొండ/బిచ్కుంద/తాడ్వాయి/నాగిరెడ్డిపేట/గాంధారి/బాన్సువాడ రూరల్/రాజంపేట/ నస్రుల్లాబాద్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారులు స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మొదటిరోజు ఆయా గ్రామాల్లో మురికి కాలువలను శుభ్రం చేయడంతోపాటు పిచ్చి మొక్కలను తొలగించారు. దోమకొండలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో కలెక్టర్ పాటిల్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. డీపీవో శ్రీనివాస్‌రావు, డీఎల్‌పీవో సాయిబాబా, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ సంజయ్‌రావు, ఎంపీవో తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. బిచ్కుంద మండలం గుండెనెమ్లిలో ఎంపీడీవో ఆనంద్, ఎంపీవో మహబూబ్, తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లిలో ఎంపీడీవో రాజీవీర్ పనులను పర్యవేక్షించారు. నాగిరెడ్డిపేట మండలంలోని బంజారా తండాలో ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు, పంచాయతీ కార్యదర్శి మమత గ్రామస్తులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. మెల్లకుంట తండా, చీనూర్ గ్రామాల్లో ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శులు సవాయి, నరేందర్ పనులను పర్యవేక్షించారు. గాంధారి మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ప్రత్యేకాధికారి జానకి, రాజంపేట మండల కేంద్రంతోపాటు కొండాపూర్, ఎస్ఎస్ తండా, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీడీవో బాలకిషన్, ఎంపీవో రఘురాం, జెడ్పీటీసీ పనులను పరిశీలించారు. బాన్సువాడ, నస్రుల్లాబాద్ మండలాల్లో స్పెషల్‌డ్రైవ్‌ను ప్రత్యేకాధికారులు పర్యవేక్షించారు.



తాడ్వాయి మండలం బ్రాహ్మణపల్లిలో..



బాన్సువాడ మండలం కొయ్యగుట్టతండాలో..



నాగిరెడ్డిపేట మండలం బంజరతండాలో..



గాంధారి మండల కేంద్రంలో..



బిచ్కుంద మండలం గుండెనెమ్లిలో..



రాజంపేట మండలం కొండాపూర్‌లో..

బాల్క సుమన్ దిష్టిబొమ్మల దహనం

బాన్సువాడ/నస్రుల్లాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ మేరకు బుధవారం బాన్సువాడలోని అంబేడ్కర్ చౌరస్తా, బీర్కూర్‌లోని కామప్ప చౌరస్తా, నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మలను బుధవారం దహనం చేశారు. సుమన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని సీఎంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో సుమన్‌పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. బాన్సువాడ, బీర్కూర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మాసాని శేఖర్‌రెడ్డి, బోయిని శంకర్, నాయకులు అయినాల లింగం, అరిగె సాయిలు, సాయాగౌడ్, సునీల్, మహేందర్‌గౌడ్, సత్యనారాయణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

'గృహజ్యోతి' వివరాల సేకరణ



నిజాంసాగర్/పిట్లం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకానికి అర్హుల వివరాల సేకరణ ప్రక్రియ కొనసాగుతున్నది. బుధవారం మహమ్మద్‌నగర్ మండలం సర్వ, పిట్లం మండల కేంద్రంలో నిర్వహించిన మీటర్ నంబర్లకు ఆధార్, రేషన్‌కార్డుల లింక్ ప్రక్రియను విద్యుత్‌శాఖ డీఈఈ కామేశ్వర్ పరిశీలించారు. ఆయనవెంట విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న శాంతినికేతన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో బుధవారం డీఈవో ఎస్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనుమతి లేకుండా వసతి గృహం, జేఈఈ, ఐఐటీ తరగతులు నడుపుతున్నారని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల బుల్లెట్ చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి విఠల్ ఉన్నారు.

ప్లీనరీని విజయవంతం చేయాలి

కామారెడ్డి అర్బన్: బీసీలకు రాజ్యాధికారం కోసం జనాభా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం చేపట్టనున్న పార్లమెంట్ ముట్టడి, 9న నిర్వహించనున్న బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం పార్లమెంట్ ముట్టడి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నారాయణరావు, ఎం.మోహనాచారి, పి.నర్సింలు,రంజిత్‌కుమార్,ఎం.నాగరాణి,బండి భవిత,ఉర లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కెన్వ్యూ కంపెనీ, లయన్స్ క్లబ ఆఫ్ వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉన్నత పాఠశాల బాలికలకు స్టేఫ్రీ, నాప్కిన్స్ పంపిణీ చేశారు. కెన్వ్యూ కంపెనీ ప్రతినిధులు రామానందం, కిశోర్, లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద సంస్థ ప్రతినిధులు అనూష, బందం ప్రవీణ్, క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రతినిధులు కొప్పుల నర్సారెడ్డి, కమలాకర్‌రావు, వడ్ల రాజేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు

మాచారెడ్డి: ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఫిర్యాదుల పెట్టెను మండలంలోని గజ్యానాయక్ తండాలో బీజేపీ నాయకులు బుధవారం ఏర్పాటు చేశారు. నాయకులు రఘు, చలం, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లోనే పరీక్షాకేంద్రం

పెద్దకొడప్‌గల్(జుక్కల్): గురుకులాల ప్రవేశ పరీక్షా కేంద్రం పెద్దకొడప్‌గల్‌లోనే ఉంటుందని ప్రవేశ పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ సీహెచ్ మీనాక్షి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లలో చిన్నతక్కడ్‌పల్లి అని ఉంటుందని, విద్యార్థులు గమనించాలని సూచించారు. విద్యార్థుల వివరాలు హాల్‌టికెట్‌లో తప్పుగా ఉంటే ధ్రువీకరణపత్రాలను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.

రమాబాయి అంబేడ్కర్‌కు నివాళులు



భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్‌లో రమాబాయి అంబేడ్కర్ జయంతిని బుధవారం నిర్వహించారు. అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. రమాబాయి అంబేడ్కర్ తన భర్త అంబేడ్కర్‌కు అండగా ఉండి దళితజన ఉన్నతి కోసం పాటుపడారని కొనియాడారు. సంఘం మండల కన్వీనర్ జంగం మహేశ్, తిప్పాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్యామ్‌రాజు, ఉపాధ్యక్షుడు పోచయ్య, ప్రధానకార్యదర్శి భూపాల్, ప్రతినిధులు మహేశ్, శ్రీకాంత్, బాల్‌రాజు, రాములు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా హరిలాల్

దోమకొండ: బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా హరిలాల్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు హరిలాల తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకుని పార్టీని బలోపేతం చేస్తానన్నారు.

సెలవుదినంగా ప్రకటించాలి

మాచారెడ్డి: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు(ఈనెల 15)ను సెలవుదినంగా ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం టీపీటీఎఫ్, పీఆర్టీయూ, నాయకులు గోపాలకృష్ణ, అనిల్‌కుమార్, అంతయ్య డిమాండ్ చేశారు. మాచారెడ్డి మండలంలోని ఘన్‌పూర్ (ఎం) పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ఉపాధ్యాయులు దేవీచంద్, సంతోష్ పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ గరీబున్నీసాబేగం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఎంపీపీ గరీబున్నీసాబేగం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో.. విద్యుత్ శాఖ ఏఈ సాయినాథ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 41 గ్రామ పంచాయితీలు, తండాల్లో గృహజ్యోతి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావడంలేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించగా, ఎంఈవో రామస్వామి స్పందించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సర్వన్ మాట్లాడుతూ.. గిరిజనులకు గత ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చినప్పటికీ పోడు భూముల సాగును అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని తెలుపగా, అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని మండల అధికారులు అన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. అలాగే ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులను పరిచయం చేశారు. జెడ్పీటీసీ శ్రీలత, వైస్‌ఎంపీపీ విఠల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీవో ప్రభాకరచారి, నాయబ్ తహసీల్దార్ రాజేశ్వర్, ఎంఈవో రామస్వామి, ఆయా శాఖల అధికారులు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో జీవించాలి



బాన్సువాడ మండలం కొల్లూర్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జయకుమారి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): సేవా దృక్పథంతో జీవించడం విలువలను నేర్పుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్న తొలగించి శుభ్రం చేశారు. హరితహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, మూఢనమ్మకాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీనివాస్, లక్ష్మణచారి, మల్హార్, సుచరణ్, సత్యనారాయణ, అధ్యాపకులు, గ్రామపెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లూర్‌లో..

బాన్సువాడ రూరల్: ఎన్ఎస్ఎస్ శిబిరంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకుసాగాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయకుమారి సూచించారు. ఉత్తమ వలంటీర్లకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ గంగాధర్, రమ్యశ్రీ, అధ్యాపకులు పద్మ, స్వప్న, అనుపమ, ఆబేద్ అలీ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకురావాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్: ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని కామారెడ్డి జేఏసీ, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. 'ప్రజాస్వామ్య పరిరక్షణకు తెలంగాణ ఉద్యమకారుల బాధ్యత' అనే అంశంపై జిల్లా కేంద్రంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడే పార్టీలకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నదని ఆరోపించారు. త్వరలో జిల్లా స్థాయిలో ఆయా సంఘాలు, మేధావులు, ఉద్యమకారులు, కుల సంఘాలు, ప్రజాసంఘాలను ఏకంచేసి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. కామారెడ్డి జేఏసీ చైర్మన్ జగన్నాథం, సీపీఐ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, బహుజన సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దరాములు, ఆయా సంఘాల నాయకులు వేణుగోపాల్, రమణ, నిజ్జన రమేశ్, లక్ష్మణ్‌యాదవ్, ఐరని సందీప్, విఠల్, అరుణ్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల్లో ఫిర్యాదుల రిజిస్టర్

- వందశాతం పన్నులను వసూలు చేయాలి
- జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు



జంగంపల్లిలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్‌రావు

భిక్కనూరు: సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల వివరాలను నమోదు చేసేందుకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక రిజిస్టర్‌ను పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని జంగంపల్లిలో బుధవారం చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం జీపీ రికార్డులను పరిశీలించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వందశాతం పన్ను వసూలు చేయాలన్నారు. డీపీవో సాయిబాబా, ఎంపీవో ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

ఎంపీవోకు సన్మానం

జంగంపల్లి ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో ప్రవీణ్‌కుమార్‌తోపాటు గ్రామపంచాయతీ మాజీ ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్, నాయకులు ప్రకాశ్‌గౌడ్, సత్యం, రామగౌడ్,బాలయ్య, రవి, ఆమేస్, కార్తీక్, ప్రవీణ్, ఆనంద్, నర్సింలు, లింగంస్వామి పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గాలకు సన్మానం





నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని మంగ్లూర్, కొమలంచ గ్రామ పంచాయతీల పాలకవర్గాలను ఆయా గ్రామాల ప్రజలు బుధవారం ఘనంగా సన్మానించారు. సీడీసీ చైర్మన్ గంగారెడ్డిని కొమలంచ గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

కామారెడ్డి అర్బన్: రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ఆర్థిక సహకారంతో విజయడెయిరీ, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి పట్టణ పరిధిలోని సరంపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం, రైతు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ డెయిరీలకు పాలుపోయడం ద్వారా భవిష్యత్‌లో జరిగే నష్టాలను వివరించారు. పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి సింహారావు అన్నారు. విజయడెయిరీ గ్రామ సంఘం అధ్యక్షుడు ఆకుల రవికుమార్, మాజీ సర్పంచ్ మామిండ్ల నాగయ్య, ఉత్తమ రైతులు నాగరాజు, మారుతి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కృష్ణ, బాలు, బాబాగౌడ్, శ్రీనివాస్, పాల సంఘం కార్యదర్శి గోపాల్, సిబ్బంది లింగయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ప్రభుత్వ పాఠశాలలో ఆడిట్

బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆడిట్ చేపట్టారు. పాఠశాలకు మంజూరైన నిధులు, గ్రాంట్లు, ఖర్చులు తదితర వివరాలను ఆడిటర్లు ప్రవీణ్‌కుమార్, శివకుమార్ పరిశీలించారు. హెచ్‌ఎం డి.రాధ, ఉపాధ్యాయులు షాహెద్, జీవన్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బాన్సువాడ రూరల్: ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మండలంలోని కొల్లూర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యులు నర్సింహచారి, మణికంఠ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయకుమారి, ప్రోగ్రాం ఆఫీసర్లు రమ్యశ్రీ, గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సృజన్‌రెడ్డి, గ్రామస్తులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సక్రమంగా రుణాలు చెల్లించాలి

ఎల్లారెడ్డి: వీధి వ్యాపారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ స్వామి అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో వీధి వ్యాపారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. వీధి వ్యాపారులు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించాలని సూచించారు. మెప్మా టీఎంసీ రవిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య ప్రసాదం వితరణ

ఎల్లారెడ్డిరూరల్/నాగిరెడ్డిపేట: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిపేట, నాగిరెడ్డిపేట మండలం వెంకంపల్లిలో అయోధ్య రాముడి ప్రసాదాన్ని బజరంగ్‌దళ్ నాయకులు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన ప్రసాదం ప్యాకెట్లను వారు ఇంటింటికి పంపిణీ చేశారు.

బాలరాముడి దర్శనానికి..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి చెందిన రామభక్తులు బాలరాముడి దర్శనం కోసం అయోధ్యకు బయల్దేరి వెళ్లారు. శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆహ్వానం మేరకు లింగంపేటకు చెందిన ట్రస్ట్ సభ్యులు, భక్తులు అయోధ్యకు వెళ్లారు. మహరాజుల భగత్, బొల్లారం క్రాంతికుమార్, రాజారాం కిరణ్‌కుమార్, మంగలి నవీన్‌కుమార్, రాజారాం నాగరాజు, రంజిత్ తదితరులు అయోధ్య వెళ్లినవారిలో ఉన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఈనెల 13న నల్లగొండలో నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బహిరంగ సభకు ఎల్లారెడ్డి నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నియమితులయ్యారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని కాస్లాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎంపీడీవో రాణి బుధవారం భూమిపూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.14లక్షల 85వేలతో పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీటీసీ సాయిబాబా, ఎంపీవో సూర్యకాంత్, పంచాయతీ కార్యదర్శి జోతి, కాంగ్రెస్ నాయకులు హన్మాండ్లు, హైమద్ తదితరులు పాల్గొన్నారు.